క్లుప్తంగా

విద్యార్థులకు అభినందనలు



అభినందిస్తున్న కలెక్టర్, ఎస్పీ, డీఈఓ

సూర్యాపేట : గణతంత్ర దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో గోరంట్ల హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సీత ఇష్టాలు బుర్రకథ కళా ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులను, ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్‌ను కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్, డీఈఓ అశోక్ అభినందించారు.

వెంకన్న త్యాగం గొప్పది

భానుపురి : పీడిత, తాడిత ప్రజల పక్షాన పోరాడుతూ అమరత్వం చెందిన పిడమర్తి వెంకన్న త్యాగం గొప్పదని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్ అన్నారు. ఆదివారం చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పిడమర్తి వెంకన్న వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లుబెల్లి వెంకట్ రెడ్డి, నాయకులు దేశోజు మధు, కోట మధుసూదన్ రెడ్డి, వీర్యా నాయక్, బండి రవి, బోనగిరి గిరిబాబు, దండి ప్రవీణ్, బొల్లె వెంకన్న, బోల్క పవన్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి వేయింగ్ మిషన్ అందజేత



అంగన్‌వాడీ కేంద్రానికి వేయింగ్ మిషన్‌ను బహూకరిస్తున్న దాతలు

సూర్యాపేట : గణతంత్ర వేడుకల సందర్భంగా 15వ వార్డులోని అంగన్‌వాడీ సెంటర్‌లో కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వార్డుకు చెందిన కాస రాఘురాం, శారద దంపతులు అంగన్‌వాడీ కేంద్రానికి వెయింగ్ మిషన్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, ఆయా భాగ్యలక్ష్మి, సీనియర్ సిటిజన్ పాదిల సుదర్శన్, వర్దెల్లి అరుణ, కాసా రఘురామ్ శారద దంపతులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావం అలవర్చుకోవాలి



ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేస్తున్న రేఖ

అర్వపల్లి : ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకోవాలని జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి, రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురంలో ఆదివారం జరిగిన కంఠమహేశ్వరస్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, శేఖర్, గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



నాగారం : ఈటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన



సూర్యాపేట : జిల్లా పోలీస్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



సూర్యాపేట : పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



సూర్యాపేట : పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర వేడుకలకు హాజరైన వివిధ శాఖల అధికారులు



సూర్యాపేట : డాగ్ స్క్వాడ్ ప్రదర్శన



చివ్వెంల : తహసీల్దార్ కార్యాలయంలో..



భానుపురి : సీపీఐ కార్యాలయంలో..



సూర్యాపేట పబ్లిక్ క్లబ్‌లో..



తుంగతుర్తి : తహసీల్దార్ కార్యాలయంలో..



నాగారం : పోలీస్‌స్టేషన్‌లో..



భానుపురి : బీజేపీ కార్యాలయంలో..



తిరుమలగిరిలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సామేల్



సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో..



భానుపురి : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



సూర్యాపేట జిల్లా గ్రంథాలయంలో..



చివ్వెంల : జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో..



అర్వపల్లిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్



సూర్యాపేట : పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు



పెన్‌పహాడ్ : తహసీల్దార్ కార్యాలయంలో..



మద్దిరాల : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



నూతనకల్ : తహసీల్దార్ కార్యాలయంలో..



తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయంలో..



అర్వపల్లి : అడివెంల ప్రాథమిక పాఠశాలలో..



నాగారం : తహసీల్దార్ కార్యాలయంలో..



అర్వపల్లి : పోలీస్ స్టేషన్‌లో..



ఆత్మకూర్(ఎస్) : తహసీల్దార్ కార్యాలయంలో..

మహాధర్నాకు పెద్దసంఖ్యలో తరలిరావాలి



నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లి : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28న జరిగే రైతు మహాధర్నాకు రైతులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని బీఆర్ఎస్ జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జిల్లా నాయకుడు, మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. రైతు మహాధర్నా విజయవంతానికై ఆదివారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో మండల సన్నాహక సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కిషోర్ నాయకత్వంలో భారీగా తరలి వెళ్లనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు పొట్టిపాక సైదులు, కోటమర్తి మల్లయ్య, ఓర్సు వెంకన్న, బైరబోయిన పెద్దయ్య, లొడంగి నాగరాజు, రవీందర్, కిరణ్, శైలేందర్, సంతు, యాదయ్య, యాగానందం, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నాగారం : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి, మండల ఇన్‌చార్జ్ బొజ్జ సైదులు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళా మండలి మండల నియోజకవర్గ అధ్యక్షుడు చిప్పలపల్లి మల్లేష్ మాదిగ, నరేష్, బొంకూరి జలంధర్, మల్లేపాక సుమన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సంక్షిప్త సమాచారం

నూతన కార్యవర్గం ఎన్నిక

తుంగతుర్తి : తుంగతుర్తి మండల పద్మశాలి సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోట రామస్వామి, ఉపాధ్యక్షుడిగా యనగందుల గిరి, కార్యదర్శిగా పెండెం వెంకటేశ్వర్లు, కోశాధికారిగా వేముల రాంగోపాల్, కార్యవర్గ సభ్యులుగా అడెపు అంజయ్య, రచ్చ చంద్రమౌళి, పెండెం సత్యనారాయణ, బేతు వెంకటేశ్వర్లు, కోట ఎల్లయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు ఎనగందుల శ్రీనివాస్, పెండెం మధుసూదన్, గూడూరి శ్రీనివాస్, శశిధర్, పెండెం గణేష్, మేక సుధాకర్, మధు, ఉమేష్, పోల్లు సోమయ్య, రమేష్, సాంబశివ, రఘు, గోపి, అచ్చయ్య పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికచేయూత

నాగారం : నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన దాసరి రవి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వర్ధమానుకోట జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 1991–92 టెన్త్ బ్యాచ్ స్నేహితులు ఆదివారం బాధితుడిని పరామర్శించారు. రూ.10వేల విలువ గల నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు దర్శన వెంకన్న, అయినాల అశోక్‌కుమార్, కొత్త సోమిరెడ్డి, పదాల వెంకన్న, మారపాక అంజయ్య, మారపాక పిచ్చయ్య, బుర్ర ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం



నూతనకల్ : బక్కహేమ్లు తండాలో పథకాల మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే



పెన్‌పహాడ్ : లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్



నాగారం : లక్ష్మాపురంలో పథకాల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న అధికారులు



తుంగతుర్తి : సింగారంతండాలో..

నూతనకల్ : రాష్ట్రంలో పేదలందరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. ఆదివారం బక్కహేమ్లు తండాలో నిర్వహించిన పథకాల ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడారు. పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి బాలునాయక్, తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ రాంబాబు కోరారు. ఉయ్యాలవాడ గ్రామంలో ఆదివారం పథకాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీఓ గోపి, ఏఓ గణేష్, ఎంఈఓ బాలునాయక్, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ఇందిరమ్మ పాలనలోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. ఆదివారం దుబ్బతండాలో నిర్వహించిన పథకాల ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రసాద్, తహసీల్దార్ లాలు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల సురేష్‌రావు పాల్గొన్నారు.

మద్దిరాల : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు. ఆదివారం రామచంద్రపురంలో పథకాల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగయ్య, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఎస్‌ఐ వీరన్న, ఏఓ అనిషారూహి పాల్గొన్నారు.

నాగారం : పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డీఈఓ, మండల ప్రత్యేక అధికారి కె.అశోక్ అన్నారు. ఆదివారం లక్ష్మాపురంలో ప్రజా పాలన పథకాలను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.బ్రహ్మయ్య, ఎంపీడీఓ కె.మారయ్య, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ యారల ఇంద్రసేనారెడ్డి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ చందన, ఏఓ కృష్ణకాంత్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తిరుమలగిరి మండల ప్రత్యేక అధికారి నర్సింగరావు అన్నారు. ఖోక్యానాయక్ తండాలో ఆదివారం పథకాల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపీడీఓ లాజరస్, వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, జమ్మిలాల్ పాల్గొన్నారు.

చివ్వెంల : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం తండాలో 200 మంది లబ్ధిదారులకు ఆయా పథకాలకు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రిష్ణయ్య, ఎంపీడీఓ సంతోష్ కుమార్, ఏపీఓ నాగయ్య, ఎంపీఓ దయాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చింతమళ్ల రమేష్ పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : మక్త కొత్తగూడెంలో పథకాల లబ్ధిదారులకు ఆదివారం మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ నాయక్, తహసీల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్, ఎంపీడీఓ హసీం, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : పథకాలను ప్రతి గడపకూ అందజేస్తున్న ఘనత కాంగ్రెస్‌దే అని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. ఆదివారం సింగారం తండాలో సంక్షేమ పథకాలను అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నాగుల నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తహసీల్దార్ దయానంద్, ఎంపీడీఓ శేషు కుమార్ పాల్గొన్నారు.



మద్దిరాల : రామచంద్రపురంలో ప్రొసీడింగ్ కాపీలు అందజేస్తున్న చెవిటి వెంకన్నయాదవ్



చివ్వెంల : లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న అధికారులు, పాల్గొన్న నాయకులు



తిరుమలగిరి : ఖోక్యానాయక్ తండాలో ప్రొసీడింగ్ కాపీలు అందజేస్తున్న అధికారులు



ఆత్మకూర్ (ఎస్) : అధికారులు అందజేసిన ప్రొసీడింగ్ కాపీలతో లబ్ధిదారులు